रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

विभाग II अनुभाग
राजभाषा खण्ड
डा. सं..............
तारीख..........

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. १<br>No. 1<br>సంఖ్య 1 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | गुरुवार<br>Thursday<br>గురువారము | १७ नवंबर, १९९५ / १५ कार्तीक, १९१५ शख<br>17th November, 1994 / 14th Karthika, 1915 Saka<br>17 నవంబర్, 1994 / 14 కార్తీక, 1915 శక | खंड ९<br>Vol. 9<br>సంపుటము. 9 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 12th January, 1994 / 14th Karthika, 1915 Saka*

The Translations in Telugu of the following, namely :–

(1) The Indian Contracts Act, 1872 (Act No. 9 of 1872) and (2) The Emigration Act, 1983 (Act No. 31 of 1983) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 12 జనవరి, 1994 / 14 కార్తీక, 1915 శక

ఈ క్రింది చట్టములు: అనగా:—

(1) ది ఇండియన్ కాంట్రాక్టు యాక్టు 1872 (1872 లోని 9వ చట్టము) మరియు (2) ది ఎమిగ్రేషన్ యా 1983 (1983 లోని 31వ చట్టము) యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూల ప్రచురించబడుచున్నవి. ఇది ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్ట యొక్క 8వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠమైనట్లు భావించవలెను.

# వలస చట్టము, 1983

## (1983 లోని 31వ చట్టము)

(10 సెప్టెంబరు, 1983)

**భారత దేశ పౌరులు వలస పోవుటకు సంబంధించిన శాసనమును ఏకీకరించి, సవరించుటకైన చట్టము.**

భారత గణరాజ్యపు ముప్పది నాలుగవ సంవత్సరంలో పార్లమెంటుచే ఈ క్రింది విధంగా శాసనము చేయడమైనది:-

## అధ్యాయము I

## ప్రారంభిక

1. (1) ఈ చట్టాన్ని వలస చట్టము, 1983 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ, వర్తింపు మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశానికి విస్తరించును. మరియు భారతదేశం వెలుపలగల భారతదేశ పౌరులందరికి కూడా వర్తించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా నియతంచేయు తేదీన అమలులోనికి వచ్చును. ఈ చట్టమునందలి వేరువేరు నిబంధనలకై వేరువేరు తేదీలను నియతం చేయవచ్చును. అట్టి ఏదేని నిబంధనలో ఈ చట్ట ప్రారంభమును గూర్చిన ఏదేని నిర్దేశమును ఆ నిబంధన యొక్క ప్రారంభమును గూర్చిన నిర్దేశంగా అన్వయించుకొనవలెను.

2. (1) ఈ చట్టములో, సందర్భాన్నిబట్టి అర్థం వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఏ) "ధ్రువపత్రము" అనగా 11వ పరిచ్ఛేదం క్రింద జారీచేసిన రిజిస్ట్రీ ధ్రువపత్రమని అర్థము;

(బీ) "ప్రయాణ సాధనము" అను పదబంధ పరిధిలో జలయానము, వాహనము, నాటుపడవ, మరియు వాయుయానము చేరియుండును;

(సీ) "ఆశ్రితుడు" అనగా వలసదారుకు బంధువైయుండి అతనిపై ఆధారపడిన ఎవరేని వ్యక్తి అని అర్థము;

(డీ) "వలసదారు" అనగా వలసపోదలచిన, లేక వలసపోవు లేక వలస పోయిన ఎవరేని భారతదేశ పౌరుడు అని అర్థము; కాని ఈ పదపరిధిలోనికి ఈ క్రింది వారు రారు:-

(i) వలసదారుని ఆశ్రితుడు - అట్టి ఆశ్రితుడు ఆ వలసదారు వెంట పోయినను లేక వలసదారు శాసనసమ్మతంగా వలసపోయిన దేశంలో అతనితో ఉండు నిమిత్తం ఆ తరువాత వెళ్లినను సరే-